క్లుప్తంగా

పోషకాహారంతో ఆరోగ్యం



డోర్నకల్: పోషకాహారంతో చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఐసీడీఎస్ డోర్నకల్ ప్రాజెక్ట్ సీడీపీఓ లక్ష్మి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని న్యూ నెహ్రూస్ట్రీట్‌లో గురువారం నిర్వహించిన పోషక మాసోత్సవాల్లో సీడీపీఓ మాట్లాడారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రేఖాబాయి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



కేసముద్రం: మున్సిపాలిటీ పరిధి ధన్నసరి గ్రామానికి చెందిన పట్ల వెంకన్న అనే వ్యక్తి కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. వైద్యఖర్చుల నిమిత్తం 1993–94 ఎస్సెస్సీ బ్యాచ్‌కి చెందిన విద్యార్థులు రూ.24వేల ఆర్థికసాయాన్ని గురువారం అందజేశారు. కార్యక్రమంలో రవి, వీరభద్రాచారి, శ్రీధర్, బాలు, శ్రీనివాస్, శంకర్, మహేందర్ పాల్గొన్నారు.

'ప్రైవేట్‌కు అప్పగించొద్దు'

నెహ్రూసెంటర్: కార్మిక సంక్షేమ బోర్డును ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించే నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రేషపల్లి నవీన్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంద శంకర్ డిమాండ్ చేశారు. సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గురువారం ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో బూర్గుల శ్రీను, కొమ్ము యాకయ్య, రామనర్సు, సురేష్, కోటేష్, వెంకన్న, శ్రీను పాల్గొన్నారు.

పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

కురవి: రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నల్లపు సుధాకర్ అన్నారు. గురువారం కురవి సీపీఎం కార్యాలయంలో రైతు సంఘం సమావేశం కొండబత్తుల వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయరంగాన్ని కాపాడుకోవాలని తెలిపారు. పత్తి దిగుమతి మీద 11 శాతం సుంకాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎం.కోటయ్య, కట్ల కృష్ణయ్య, బత్తిని వీరభద్రం, పిట్టల ఉపేందర్, జగ్గ్‌రాం, బాలునాయక్, చలగొల్ల మల్లయ్య, మాధవరావు, ఆమెడ చంద్రయ్య, రామచంద్రు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు గిరిజనులకు చేరువకావాలి

కురవి: కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు గిరిజనులకు చేరువకావాలని ఐకేపీ ఏపీఎం దుర్గారావు అన్నారు. గురువారం స్థానిక గాయత్రి మండల సమాఖ్య కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆదికర్మయోగి పథకానికి సంబంధించి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా జోనల్ మేనేజర్, పరిశీలకుడు ప్రదీప్‌కుమార్, బాలాజీ, సుగుణ, రమణ పాల్గొన్నారు.

రహదారికి మరమ్మతులు

గూడూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లే దారి బురదమయమై నడవలేని పరిస్థితులు నెలకొన్నాయి. రెండు రోజుల క్రితం కళాశాలను సందర్శించిన డీఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ సొంత ఖర్చులతో రహదారి మరమ్మతులు చేయిస్తానని చెప్పాడు. గురువారం డీఎస్ఎఫ్ఐ మండల ఇన్‌చార్జ్ బానోతు దేవేందర్, వీరేష్, నవీన్, హరి, జగన్, గణేష్ కంకర డస్ట్ చేసి మరమ్మతులు చేయించారు.

లంబాడీలపై సీఎం కక్ష



మరిపెడ: లంబాడీలపై సీఎం రేవంత్‌రెడ్డి కక్ష కట్టాడని మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మరిపెడ మండల కేంద్రంలో లంబాడీల హక్కుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన లంబాడీల ఆత్మగౌరవ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. లంబాడీల రిజర్వేషన్లు తొలగించేందుకు సీఎం కుట్ర చేస్తున్నట్లు ఆరోపించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత, బీఆర్ఎస్ యువజన సంఘం జిల్లా నాయకులు డీఎస్ రవిచంద్ర, మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్న, రాంబాబు, రవీందర్, రెడ్డి, బోడ వీరన్న పాల్గొన్నారు.

'బతుకమ్మ'కు దారేది?

- రోడ్డు తెగి రెండేళ్లు, పట్టించుకోని అధికారులు
- తాటి దుంగలే ఆధారం
- ఇబ్బంది పడుతున్న మహిళలు



దారి లేక నీటిలోంచి బతుకమ్మలతో వెళ్తున్న మహిళలు

దంతాలపల్లి: తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలలో అతి పెద్దపండుగా బతుకమ్మ. అలాంటి బతుకమ్మ ఆడేందుకు సరైన దారి లేక మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని బోడ్లాడ గ్రామ శివారులో బతుకమ్మ ఆడుకోవడానికి విశాలమైన మైదానం ఉంది. పక్కనే గ్రామానికి చెందిన కొండలమ్మ చెరువు ఉంది. గ్రామ మహిళలు అక్కడే బతుకమ్మ ఆడడంతో ఆ ప్రాంతానికి బతుకమ్మ బండ అనే పేరు వచ్చింది. వీటితోపాటు పక్కనే కొండలమ్మ గుట్ట ఉండడంతో గత ప్రభుత్వ హయాంలో వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని కొండలమ్మ గుట్టపై మిషన్ భగీరథ వాటర్ స్టంప్ ఏర్పాటు చేసింది. వీటన్నింటి సౌకర్యం కోసం సుమారు కిలోమీటరు వరకు సీసీ రోడ్డు నిర్మించారు.

రెండుసార్లు తెగిన సీసీ రోడ్డు

మిషన్ భగీరథ అధికారుల ముందు చూపులేకపోవడంతో రోడ్డుపనులు నాసిరకంగా నిర్మించారు. వరద ప్రవాహం ఎక్కువగా ఉందని తెలిసిన సరైన రూపకల్పన చేయలేదు. దీంతో గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలతో సీసీ రోడ్డు రెండు చోట్ల తెగిపోయింది. దీంతో బతుకమ్మ ఆడుకోవడానికి వెళ్తున్న మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అటువైపు వెళ్లాలంటే తాటిదుంగలు పరుచుకొని జాగ్రత్తగా వెళ్లాల్సిందే. ఇప్పటికైన అధికారులు సరైన రూపకల్పన చేసి నాణ్యతతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.



బతుకమ్మ కోసం బాట తీస్తున్న గ్రామస్తులు

జారి పడుతున్నాం..

మిషన్ భగీరథ అధికారుల ముందు చూపులేకపోవడంతో రోడ్డు పనులు నాసిరకంగా నిర్మించారు. బతుకమ్మ పట్టుకుని తాటి దుంగలపై వెళ్తుంటే, పాకురు పట్టి జారిపడుతున్నాం. దీంతో గాయాలు కావడంతో బతుకమ్మ ఆడకుండానే తిరిగి ఇంటికి వెళ్తున్నాం. అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టాలి.

– కారెం లలిత, గ్రామస్తురాలు

కొనసాగుతున్న యూరియా కష్టాలు



నర్సింహులపేట: యూరియా కోసం ఎగబడుతున్న రైతులు



డోర్నకల్ పీఏసీఎస్ వద్ద మైకులో మాట్లాడుతున్న ఏఓ

నర్సింహులపేట: నర్సింహులపేటలో ఇంకా యూరియా కోసం నిత్యం రైతువేదిక, పీఏసీఎస్ కార్యాలయం ఎదుట ఉదయం నుంచే ఎగబడుతున్నారు. యూరియా కష్టాలు నెల రోజులు దాటిన ఇంకా తీరకపోవడంతో రైతులు జిరాక్స్‌లు పట్టుకొని ఉదయం నుంచే లిస్టుల ప్రకారం క్యూలో ఉంటున్నారు. నెలరోజులు దాటిన ఎక్కువ సాగు చేస్తున్న రైతులకు రెండోసారి యూరియా అందక ఇబ్బందులు పడుతూ అధికారుల చుట్టు ప్రదక్షిణలు చేస్తున్నా ఫలితం లేక ఇంటికి తిరిగిపోతున్నారు. గురువారం లిస్టు ప్రకారం 444 బస్తాలు వచ్చిన, కూపన్లు తీసుకున్న రైతులు సుమారుగా 15మందికి దొరకక అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇంటికి వెళ్లారు. యూరియా కష్టాలు ఎప్పుడు తీరుతాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

డోర్నకల్: మండలంలో యూరియా కొరత కొనసాగుతోంది. గురువారం మన్నెగూడెం, చిలుకోడు రైతువేదికలతోపాటు గొల్లచర్ల సమీపంలోని డోర్నకల్ పీఏసీఎస్‌లో అరకొరగా ఎరువులను పంపిణీ చేశారు. వ్యవసాయ అధికారి మురళీమోహన్, సీఐ చంద్రమౌళి, ఎస్సై వంశీధర్ ఆధ్వర్యంలో యూరియా పంపిణీ చేశారు. పంపిణీ పూర్తయినా యూరియా అందని రైతులు పీఏసీఎస్ వద్దే ఉండటంతో రైతులందరికీ కూపన్ల ద్వారా యూరియా పంపిణీ చేస్తామని ఏఓ మైకులో ప్రకటించారు.

నెల్లికుదురు: రైతు భరోసా డేటా ఆధారంగా రైతులకు యూరియా పంపిణీ చేస్తున్నట్లు మండల ప్రత్యేక అధికారి జినుగు మరియన్న తెలిపారు. మండలంలోని నెల్లికుదురు, శ్రీరామగిరి, ఎర్రబెల్లిగూడెం గ్రామాల సొసైటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 6సెంటర్లల్లో గురువారం 80మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ చందా నరేష్, ఎంపీడీఓ సింగారపు కుమార్, ఎస్సై చిర్ర రమేష్ బాబు పాల్గొన్నారు.

దీన్ దయాళ్ స్ఫూర్తితో సాగుదాం..



మహబూబాబాద్ అర్బన్: దీన్‌దయాళ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మహబూబాబాద్ అర్బన్: దీన్ దయాళ్ ఉపాధ్యాయ సేవా స్ఫూర్తితో ముందుకు సాగుదామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో గురువారం పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఒద్దిరాజు రామచంద్రరావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు చీకటి మహేష్‌గౌడ్, గడ్డం అశోక్ గౌడ్, మదన్, జిల్లా ఉపాధ్యక్షురాలు ఓర్సు పద్మ, పల్లె సందీప్, పెంటయ్య, రమేష్ పాల్గొన్నారు.

గూడూరు: మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో భూపతిపేట, చిన్న ఎల్లాపురంలో గురువారం పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు వడ్లకొండ యాకయ్యగౌడ్, కొణిదల సంపత్, బండి రాజు, జక్కుల రాజు వారి తల్లుల పేర్లపై మొక్కలు నాటారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకన్న, గుగులోతు రాంబాబు, చెల్పూరు శ్రీశైలం పాల్గొన్నారు.

నిరుపయోగంగా డబుల్ బెడ్రూం ఇళ్లు



మాట్లాడుతున్న సాయిలు

తొర్రూరు: పోరాటాలతోనే డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీ సాధించవచ్చని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బందు సాయిలు అన్నారు. డబుల్ బెడ్రూం ఇళ్లను పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని గోపాలగిరి రోడ్డులోని ఇళ్ల వద్ద నిరసన కార్యక్రమాలు గురువారం కొనసాగాయి. సాయిలు మాట్లాడుతూ.. రూ.కోట్లు వెచ్చించి నిర్మించిన ఇళ్లను నిరుపయోగంగా మార్చడం సరికాదని, పంపిణీపై స్పష్టత ఇవ్వకుంటే దసరా తర్వాత పేదలచే గృహ ప్రవేశాలు చేయిస్తామన్నారు. ఈనెల 27న జరిగే ఆర్డీఓ కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, ఎండీ యాకూబ్, పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య, పార్టీ నాయకులు దొనుక దర్గయ్య, జమ్ముల శ్రీనివాస్, మార్క సాంబయ్య, తిమ్మిడి రవి, మల్లయ్య పాల్గొన్నారు.

కాత్యాయనీ అవతారంలో దుర్గాదేవి



బయ్యారం: గంధంపల్లి-కొత్తపేటలో పూజలో పాల్గొన్న భక్తులు



గూడూరు సాయిబాబా ఆలయంలో..

బయ్యారం: మండలంలోని పలు గ్రామాల్లో కొలువుదీరిన దుర్గామాత గురువారం కాత్యాయనీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. బయ్యారం, గంధంపల్లి-కొత్తపేట, ఇర్సులాపురం తదితర గ్రామాల్లో ప్రతిష్ఠించిన దుర్గామాతకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గూడూరు: మండల కేంద్రంలోని శ్రీ షిర్డీసాయిబాబా ఆలయ ప్రాంగణంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొలువుదీరిన దుర్గాదేవి గురువారం కాత్యాయనీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ పూజారి ఆశీష్‌పాండ్యే వేదమంత్రోచ్ఛరణల నడుమ అష్టోత్తర పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

క్రైం కార్నర్..

వైన్ షాపులో చోరీ

గూడూరు: మండల కేంద్రంలోని ఓ వైన్ షాపులో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన సంఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. వివరాల ప్రకారం గూడూరు నుంచి నెక్కొండ, కేసముద్రం మండలాలకు వెళ్లే ప్రధాన రహదారి వైపు మూసిన సినిమా థియేటర్‌లో రుత్విక్‌సాయి వైన్స్ షాపు కొనసాగుతుంది. రోజువారి మాదిరిగా షాపులో పనిచేసే సిబ్బంది రాత్రి వ్యాపార సమయం ముగిశాక తాళాలు వేసి ఇంటికి వెళ్లారు. రాత్రి అగంతకులు షాపు పక్క ఉన్న తలుపులు పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. ఉదయం షాపు ఎదుట శుభ్రం చేసే వ్యక్తి వెళ్లి షాపు పక్క పరిసర ప్రాంతాన్ని శుభ్రం చేస్తుండగా, పక్కనున్న షాపు తలుపులు పగులగొట్టినట్లు గుర్తించి, సమీపంలోని తనకు తెలిసిన వ్యక్తికి తెలిపారు. వెంటనే షాపు నిర్వాహకులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకొని చోరీ జరిగిన తీరును పరిశీలించారు. ఫిర్యాదు చేస్తే పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఎస్సై గిరిధర్‌రెడ్డి తెలిపారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

గూడూరు: భార్యాభర్తల మధ్య గొడవతో మనస్తాపానికి గురై పురుగుల మందు తాగిన భర్త ఎంజీఎంలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు ఎస్సై బి.గిరిధర్‌రెడ్డి తెలిపారు. వివరాల ప్రకారం.. మండలంలోని కోబల్‌తండా శివారు మూడుగుడిసెల తండాకు చెందిన గుగులోతు మంగీలాల్(35) వారంరోజుల క్రితం భార్యతో గొడవపడ్డాడు. దీంతో ఆమె తల్లిగారి ఊరైన లైన్‌తండాకు వెళ్లింది. ఈనెల 17న మంగీలాల్ భార్య వద్దకు వెళ్లి ఇంటికి రమ్మని అడిగాడు. ఆమె పెద్దల సమక్షంలో పంచాయతీ అయ్యాక వస్తాను, అప్పటి వరకు రాను అనడంతో మనస్తాపానికి గురైన మంగీలాల్ తిరిగి ఇంటికి వెళ్తూ మధ్యలో మర్రిమిట్ట సమీపంలో పురుగుల మందుతాగి పడిపోయాడు. సమాచారం అందుకున్న మంగీలాల్ తమ్ముడు, తల్లి కల్సి వెంటనే వరంగల్ ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అనారోగ్యంతో గ్రామ కార్యదర్శి మృతి



విజయ్ (ఫైల్)

మరిపెడ రూరల్: మరిపెడ మండలం కోట్యాతండా గ్రామ పంచాయతీ కార్యదర్శి కొమ్ము విజయ్ (35) అనారోగ్యంతో మృతి చెందాడు. విజయ్ గుండె సంబంధిత వ్యాధితో కొంత కాలంగా బాధపడున్నాడు. విజయ్ స్వగ్రామం సూర్యాపేట జిల్లా మద్దిరాల గ్రామం కాగా, మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. విషయం తెలుసుకున్న తోటి కార్యదర్శులు నివాళులర్పించారు.

అంగన్‌వాడీ సిబ్బంది బైండోవర్

మహబూబాబాద్ రూరల్: తమ సమస్యల పరిష్కారం కోరుతూ చలో హైదరాబాద్ వెళ్తున్న 12మంది అంగన్‌వాడీ సిబ్బందిని అదుపులోకి తీసుకుని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామని మహబూబాబాద్ టౌన్ సీఐ గట్ల మహేందర్ రెడ్డి గురువారం తెలిపారు.

ఐదోరోజు అట్ల బతుకమ్మ వేడుకలు

ఐదోరోజు అట్ల బతుకమ్మ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్, ఎంపీడీఓ, ఐకేపీ కార్యాలయాలతోపాటు అంగన్‌వాడీ కేంద్రాల్లో, ప్రభుత్వ ఆస్పత్రుల్లో బతుకమ్మ ఆడారు. గ్రామాల్లోని ఆలయ ప్రాంగణంలో మహిళలు బతుకమ్మలను ఒక్క దగ్గర పెట్టి నృత్యాలు చేస్తూ సంబురాలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్ అర్బన్: సాయిదత్తహర్ష ఒకేషనల్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు



డోర్నకల్: పెరుమాళ్లసంకీస అంగన్‌వాడీ కేంద్రంలో బతుకమ్మ వేడుకలు



మరిపెడ: పీహెచ్‌సీలో వేడుకల్లో పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రవిరాథోడ్



మానుకోటలోని శ్రీవీరబ్రహ్మేంద్రస్వామివారి ఆలయంలో..



కురవి: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



మానుకోటలో బతుకమ్మలతో యువతులు



గార్ల సీహెచ్‌సీలో బతుకమ్మ వేడుకల్లో సిబ్బంది

సంక్షిప్త సమాచారం

సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్: గిరిజన ఆశ్రమ పాఠశాలల హాస్టళ్ల డైలీవేజ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. కార్యక్రమంలో కుర్ర మహేష్, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, నాగన్న, మహేష్ పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ

మహబూబాబాద్ రూరల్: హెచ్ఎఫ్ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు నిత్యావసర వస్తువులను గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎఫ్ఎం ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ బిషప్ జీవీ.ఇశ్రాయేలు, వైస్ చైర్మన్ జి.సునీత పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి

నెల్లికుదురు: ప్రతి విద్యార్థి నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ అరిగకూటి శ్రీనివారెడ్డి అన్నారు. మండలంలోని రామన్నగూడెం గ్రామంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 6వ రోజు క్యాంపులో గురువారం ప్రిన్సిపాల్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్పకుంట్ల అనిల్ పాల్గొన్నారు.

ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి

గూడూరు: పిల్లల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని పిల్లల డాక్టర్ చిరంజీవి అన్నారు. మండలంలోని భూపతిపేట రైతువేదికలో గురువారం అయోధ్యపురం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్ అనే కార్యక్రమంలో వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ షిరాజ్, జీపీ కార్యదర్శి సుమంత్, మేరి, గణేష్, హేమలత, విశాల్ పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

తొర్రూరు రూరల్: మత్తు పదార్థాలతో అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకురాలు జీడురు సువర్ణ అన్నారు. గురువారం మండలంలోని చింతలపల్లి గ్రామంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వినియోగంతో జరిగే ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

వేతనాలు విడుదల చేయాలి

మహబూబాబాద్: సీఆర్టీయూల వేతనాలు విడుదల చేయాలని పీఆర్టీయూ మండల అధ్యక్షుడు రామోజీ డిమాండ్ చేశారు. పీఆర్టీయు మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం డీటీఓ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. హరికిషన్, దేవేందర్, చిట్టిబాబు, రవీందర్ పాల్గొన్నారు.

లంబాడ జేఏసీ ఏర్పాటు

మహబూబాబాద్ రూరల్: మండలంలోని బోడగుట్టతండాలో లంబాడ గిరిజన జేఏసీ గురువారం ఏర్పాటు చేసుకున్నారు. జేఏసీ అధ్యక్షుడిగా తేజావత్ మంగ్యనాయక్, ఉపాధ్యక్షుడిగా అజ్మీర వెంకన్ననాయక్, కార్యదర్శులుగా భూక్య వీరన్న నాయక్, వాంకుడోత్ లింగ్యనాయక్ ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా కిషన్ నాయక్, సుందర్, నవీన్, రమేష్, వీరన్నను ఎన్నుకున్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత

గార్ల: గార్లకు చెందిన కేఎల్ఎన్ చార్యులు సెల్‌ఫోన్ చోరీకి గురవడంతో పోలీసులు సీఈఐఆర్ యాప్ ద్వారా గుర్తించి గురువారం బాధితుడికి అప్పగించినట్లు ఎస్సై ఎస్‌కె రియాజ్‌పాషా తెలిపారు.

లఘు చిత్రాల ప్రదర్శన

మహబూబాబాద్ రూరల్: చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించటానికి రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ రూపొందించిన లఘు చిత్రాలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మహబూబాబాద్ కారాగారంలో గురువారం ప్రదర్శించారు.

కరపత్రాల ఆవిష్కరణ

డోర్నకల్: అంతిమ దైవ ప్రవక్త మోహమ్మద్ బోధనలపై ఈనెల 30న మహబూబాబాద్‌లో నిర్వహించనున్న సభను విజయవంతం చేయాలని స్థానిక ఉస్మానియా మసీదు పేషీ ఇమాం సుల్తాన్ కోరారు. గురువారం సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

గ్రామానికి దారి ఏర్పాటు

బయ్యారం: వారంక్రితం మండలంలోని కంబాలపల్లి-భీమ్లాతండా గ్రామాల మధ్య దెబ్బతిన్న రహదారికి మరమ్మతులు చేయడంలో సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు విఫలమయ్యారు. దీంతో పలు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. కనీసం మోటర్‌సైకిల్ వెళ్లే పరిస్థితి లేకుండాపోవడంతో గురువారం స్థానికులు శ్రమదానంతో దారిని ఏర్పాటు చేసుకున్నారు. ఇప్పటికైనా రహదారికి మరమ్మతులు చేసి రాకపోకలు కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.

ఆస్పత్రిని అందుబాటులోకి తేవాలి

తొర్రూరు: వంద పడకల ఆస్పత్రిని అందుబాటులోకి తేవాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి కోరారు. డివిజన్ కేంద్రంలో గురువారం మాస్‌లైన్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రవి మాట్లాడారు. కార్యక్రమంలో వీరన్న, యాకయ్య, కేశవులు పాల్గొన్నారు.

ప్రైవేట్ ఆస్పత్రినుంచి పరిహారం అందజేత

తొర్రూరు: అధిక ధరలకు మందులు అంటగట్టిన ప్రైవేట్ ఆసుపత్రి నుంచి వినియోగదారుల సమాచార కేంద్రం చొరవతో బాధితుడికి పరిహారం అందింది. డీసీఐసీ జిల్లా ఇన్‌చార్జ్ వింజమూరి సుధాకర్ గురువారం డివిజన్ కేంద్రంలో బాధితుడు డీఎస్ వెంకన్నకు పరిహార సంబంధిత పత్రం అందించారు. ఆసుపత్రి నిర్వాహకులకు నోటీసులు అందించి వారి నుంచి రూ.5వేల పరిహారం బాధితుడికి అందించారు.

ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం

గార్ల: ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం వేడుకలను గురువారం స్థానిక సీహెచ్‌సీ ఆస్పత్రిలో వైద్యులు, వైద్య సిబ్బంది ఘనంగా జరుపుకున్నారు. ఫార్మసిస్ట్ జ్యోతి చేతుల మీదుగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో డాక్టర్ సతీష్‌కుమార్, వైద్యసిబ్బంది స్వాతి, వెన్నెల, ఉపేందర్, రజిని, స్పందన, పుష్ప, శైలజ, యాకలక్ష్మి, బి శ్రీనివాస్, దేవరాజ్ పాల్గొన్నారు.